క్లుప్తంగా

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి: మహిళలు వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జంబుగుంపల, కొలిమిపాళ్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మహిళల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హనుమంతరాయుడు, సిబ్బంది రామాంజనేయులు, వెంకటేశులు పాల్గొన్నారు.

చురుగ్గా పారిశుధ్య పనులు



పాల్తూరులో చెత్తను తరలిస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండలం పరిధిలోని పాల్తూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ బ్యూలా రాణి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. కొత్త పోలీస్ స్టేషన్ నుంచి హావలిగి గ్రామానికి వెళ్లే రహదారిలో డ్రైనేజీలను శుభ్రం చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గౌడ్, నల్ల సుంకన్న, ఎంపీటీసీ వెంకటేశులు, శివ, డిష్ వెంకటేశులు, పుండుకూరు గంగన్న, సిద్ధిరాం, శర్మాస్, దాసర రోగప్ప, నాగరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉనికి కాపాడుకునేందుకే ఆరోపణలు

కూడేరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక కొర్రకోడు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించామని సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ మోటర్ కాలిపోయినపుడు పలుమార్లు తన సొంత మోటార్‌ను ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అయితే తాను పంచాయతీ బోరును ఇంటి వద్ద పెట్టుకున్నట్టు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

వైభవంగా సిడిమానోత్సవం



సిడిమానుకు బాలుడిని కట్టి తిప్పుతున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణ పరిధిలోని పైతోట ఆంధ్రా, కర్ణాటక సరిహద్దులో వెలసిన గాలి మారెమ్మ ఉత్సవంలో భాగంగా బుధవారం సిడిమాను ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు సిడిమానుకు బాలున్ని కట్టి మూడుసార్లు తిప్పి ఉత్సవాన్ని జరిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, వార్డు కౌన్సిలర్ పైతోట సంజీవప్ప, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందులు హాజరై ఆలయంలో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పైతోట రఘు, సురేష్, సత్తి తదితరులున్నారు.

సేవాదళ్, యువజన విభాగం అధ్యక్షుల నియామకం



సింగాడి ధనరాజ్



వశికేరి మల్లికార్జున

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ పట్టణ సేవాదళ్ అధ్యక్షుడిగా 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, యువజన విభాగం అధ్యక్షుడిగా మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య తనయుడు సింగాడి ధనరాజ్‌ను నియమిస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా సైనికుల్లా పని చేస్తామని సింగాడి ధనరాజ్, వశికేరి మల్లికార్జున పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

‘ఆరోగ్య సురక్ష’ దేశానికే ఆదర్శం

- ఫైసా ఖర్చులేకుండా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు
- ప్రభుత్వ విప్ కాపు, జేసీ కేతన్‌గార్గ్



రోగులతో మాట్లాడుతున్న విప్ కాపు, జేసీ కేతన్‌గార్గ్

రాయదుర్గం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా మారిందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రాయదుర్గంలోని మున్సిపల్ మోడల్ స్కూల్‌లో 20, 21వ వార్డు ప్రజల సౌకర్యార్థం బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన వారితో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్నారు. టీడీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైపోయిన ప్రభుత్వ ఆస్పత్రులకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు ప్రజారోగ్యానికి అండగా నేనున్నాంటూ సీఎం వైఎస్ జగన్ భరోసానిచ్చారన్నారు. సురక్ష వైద్య శిబిరాల్లో గుర్తించిన దీర్ఘకాలిక జబ్బులకు ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. రాయదుర్గం వేదికగా సదరం క్యాంప్ ఏర్పాటుకు సహకరించాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కు విన్నవించారు. ఇందుకు ఇన్‌చార్జ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వైద్య శిబిరాలను ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా చూడాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి, ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కౌన్సిలర్లు డిష్ గోవిందు, పైతోట సంజీవ, పొరాళ్ల గోవిందరాజులు, శారద, వన్నూరప్ప, షబ్బీర్, ఫక్రుద్దీన్, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరవ శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పవన్, మల్లికార్జున పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి

రాయదుర్గం రూరల్: సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని బొందనకల్లు (రాతిబావి వంక) గ్రామంలో వైస్ ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 321 మందికి ఓపీ నిర్వహించిన అనంతరం ఆయన పేషెంట్లకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లికార్జున, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, హరిశ్చంద్ర నాయక్, జయరాం నాయక్, స్వామి నాయక్, లోక్‌నాథ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’కు స్పందన

వజ్రకరూరు: మండల పరిధిలోని తట్రకల్లు సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ప్రతి రోగికి వివరాలతో కూడిన కేస్‌షీట్, బ్యాగు అందజేశారు. సర్పంచు ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఉస్మాన్, బీసీ సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్, కిసాన్‌సెల్ కార్యదర్శి శివలింగ, సచివాలయ కన్వీనర్ సుధాకర్, ఎంపీటీసీ రామకృష్ణ, ఫిజీషియన్ జయవర్ధన్ రెడ్డి, వైద్యులు సర్దార్‌వలి, పద్మ, స్పెషలిస్ట్ హరిత, ఎంసీహెచ్‌ఈఓ గురుప్రసాద్, హెచ్‌ఈ సత్య నారాయణ, సూపర్‌వైజర్లు నాగశంకర్, సుశీల, గ్రామ కార్యదర్శి భీమాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

విడపనకల్లు: ప్రజలు ఆరోగ్యాంగా ఉండాలన్నది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ కరణం పుష్పావతి అన్నారు. బుధవారం వి.కొత్తకోట గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరణం భీమిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్లు శ్రీకాంత్, రాజేంద్ర, వైద్య బృందం, ఎంపీటీసీ తిమ్మరాజు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, మండల ఎంఎల్‌ఓ కుళ్లాయిస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతు, రాఘవేంద్ర, సింగాడి వీరప్ప, సంజప్ప ఉన్నారు.

కంబదూరు: గొల్లపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు అసియా, ప్రవీణ్‌కుమార్, ప్రసన్నకుమార్ 286 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. కంటి వెలుగు కార్యక్రమం కింద వృద్ధులక కళ్లద్దాలను పంపిణీ చేశారు.



వజ్రకరూరు మండలం తట్రకల్లులో..



డి హీరేహాళ్‌మండలం హనుమాపురంలో..

పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

రాయదుర్గం: పేదలు కూడా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం . వన్నూర్‌స్వామి, సర్పంచ్ కృష్ణవేణి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి పేర్కొన్నారు. డి హీరేహాళ్ మండలంలోని హనుమాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో కలసి మాట్లాడారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్, డాక్టర్లు జస్వంత్, లావణ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్న, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: గోళ్ల పంచాయతీలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు విజేంద్ర, ప్రత్యూష, జమీల, ప్రసన్న భారతి 268 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. డీఎంహెచ్‌ఓ ఈ.భ్రమరాంబదేవి శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం వృద్ధులకు కంటి వెలుగు కార్యక్రమం కింద కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఎంపీపీ మారుతమ్మ, ఎంపీడీఓ సాలమాన్, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారయణ, మండల కన్వీనర్ సర్వోత్తం తదితరులు పాల్గొన్నరు.

శెట్టూరు: తిప్పనపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, తహసీల్దార్ ఫణికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, ఎంపీటీసీ బీటీ పాలాక్షి, సర్పంచ్‌లు గంగన్న, నాగరాజు ఉన్నారు.

ఆరోగ్య సేవలు భేష్

గుమ్మఘట్ట: రాష్ట్రంలో ఆరోగ్య సేవలు బేషుగ్గా ఉన్నాయని డీఎల్‌డీఓ శంకర్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు రమేష్, రాంకిషోర్, సందేశ్ కుమార్, కనకప్రియ, ఓంకారప్పలు 238 మందికి వైద్యసేవలు అందించారు. సీహెచ్‌ఓ మురళీధర్, గ్రామసచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

‘అతను డెంగీతో మృతి చెందలేదు’



డెంగీపై అవగాహన కల్పిస్తున్న జిల్లా అదనపు మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ

ఉరవకొండ: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న చిరంజీవి రెండు రోజుల క్రితం డెంగీతో మృతి చెందినట్లు కొన్ని దినపత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తమని జిల్లా అదనపు మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ తెలిపారు. బుధవారం డ్రైవర్స్ కాలనీలో వైద్య సిబ్బంది, మండల అధికారులు పర్యటించారు. కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ డెంగీపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బత్తల కోదండరామిరెడ్డి, ఎంపీడీఓ అమృతరాజ్, ఈఓ గౌస్‌సాహెబ్‌తో కలిసి జిల్లా మలేరియా నివారణ అధికారి విలేకరులతో మాట్లాడారు. చిరంజీవి ఉరవకొండలో డెంగీ పరీక్ష చేయగా నెగిటివ్ వచ్చిందని, అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో డెంగీ పరీక్ష నిర్వహించగా అక్కడ కుడా నెగిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. చిరంజీవి ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా మృతి చెందినట్లు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా డెంగీపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఉరవకొండలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

బాల్య వివాహాలు అరికడదాం

బ్రహ్మసముద్రం : బాల్యవివాహాలను అరికట్టి ఆడబిడ్డలను కాపాడుకుందామని సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. బుధవారం ఎస్ కోనాపురం ఆర్డీటీ పాఠశాలలో ఆర్డీటీ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలంగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యమన్నారు. కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టేందుకు ఆర్డీటీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆర్డీటీ ఆదినారాయణ, ఏరియా టీం లీడర్ బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖాసీంబీ, మహిళా పోలీసు వినోదమ్మ పాల్గొన్నారు.

వైభవంగా గౌరసంద్ర మారెమ్మ గ్రామోత్సవం



విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

ఉరవకొండ: ప్రసిద్ధి చెందిన బూదగవి గౌరసంద్ర మారెమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం విశేష పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం ఉత్సవ మూర్తిని మేళతాళాల మధ్య గ్రామంలో ఊరేగించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి భవనేశ్వరి దర్శించుకుని, పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, పార్టీ నాయకులు ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

పరమ పావనీ పాహిమాం



నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని ఆలయాల్లో బుధవారం వివిధ రూపాల్లో అమ్మవార్లు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు. – సాక్షిబృందం:



ఉరవకొండలో కరెన్సీ నోట్ల అలంకరణలో జగదీశ్వరీ మాత



వజ్రకరూరులో కుష్మాండ దేవిగా దర్శనమిస్తున్న మారెమ్మ







కళ్యాణదుర్గంలో అర్ధనారీశ్వరి అలంకరణలో వాసవీమాత, ఉరవకొండలో మహాలక్ష్మీ అలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి, బెళుగుప్ప తగ్గుపర్తమ్మ మాత, ప్రత్యేక అలంకరణలో కుందుర్పి చౌడేశ్వరి దేవి

మహమ్మద్ ప్రవక్త ఆదర్శప్రాయులు



మాట్లాడుతున్న షాహెబుల్లాఖాన్



హాజరైన ముస్లింలు

రాయదుర్గంటౌన్: ప్రవక్త మహమ్మద్ ఆదర్శప్రాయులని బెంగళూరుకు చెందిన తబ్లిగీ జమాత్ మౌలానా మొహమ్మద్ షాహెబుల్లాఖాన్ పేర్కొన్నారు. రాయదుర్గం జమైత్ ఉల్మా మౌలానాల ఆధ్వర్యంలో పట్టణంలోని జామియాచౌక్ మసీదు వద్ద బుధవారం సాయంత్రం నుంచి ఇషా నమాజ్ వరకూ జల్సా ఏ సిరితున్ నబీ (ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సు) జరిగింది. ఆయన ప్రసంగిస్తూ అల్లా విధేయులుగా ప్రవక్త అడుగుజాడల్లో నడిస్తేనే ప్రతి ముస్లిం జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. ఇస్లాం శాంతియుత జీవనాన్ని కోరుకుంటుందన్నారు. తల్లిదండ్రుల పట్ల విధేయత, పేదల పట్ల జాలి, దయ కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం ప్రభుత్వ ఖాజీ సైఫుల్లా, మౌలానా ముసైబ్ సాబ్ (నాయకనహట్టి), తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సుకు తరలిరండి

కూడేరు: తాడిపత్రిలో గురువారం ఏపీ పండ్లతోటల రైతు సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బీహెచ్ రాయుడు బుధవారం తెలిపారు. ఈ సదస్సుకు రైతు సంఘం నేతలు, రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం నేతలు నారాయణరెడ్డి, చితంబరమ్మ,వెంకటేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన లైన్ ఇన్‌స్పెక్టర్

కణేకల్లు: కణేకల్లు విద్యుత్‌శాఖలో పని చేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ బుధవారం అస్వస్థతకు గురయ్యాడు. కణేకల్లుకు చెందిన ఇద్దరు వ్యక్తులు విద్యుత్‌లైన్ షిఫ్ట్ విషయమై ఆలస్యం చేస్తున్న విజయ్‌కుమార్‌పై మండిపడ్డారు. దీంతో ఆయన ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. సహచర ఉద్యోగులు బళ్లారిలోని విమ్స్‌కు తరలించగా బెంగళూరుకు రెఫర్ చేసినట్లు సమాచారం.

ఈ-కేవైసీ చేయించుకోండి

కుందుర్పి: పంట నమోదు చేసుకున్న రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏఓ మహేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికీ 950 మంది రైతులు ఈ-కేవైసీ చేయించుకోలేదని తెలిపారు. రాయితీలు అందాలంటే తప్పనిసరిగా ఈ- కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి ఉషశ్రీ చరణ్



దుర్గమ్మ ఆలయంలో మంత్రి ఉషశ్రీచరణ్ దంపతులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మహిళలను శక్తిగా భావించే గొప్ప వ్యక్తి సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అని, దసరా ఉత్సవాలు ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మహాలక్ష్మీదేవి అలంకారంలో దుర్గమ్మను మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మంత్రి ఉషశ్రీ చరణ్‌ను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి ప్రసాదాలు అందచేశారు. అనంతరం మీడియా పాయింట్‌లో మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడారు. మహాలక్ష్మీ అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉత్సవాల ఏర్పాట్లు చాలా బాగా చేశారన్నారు. భక్తులు ఎంతో సంతృప్తిగా అమ్మవారిని దర్శించుకుంటున్నారన్నారు.

‘హరేసముద్రానికి బస్సు నడపాలి’

బొమ్మనహాళ్: మండలంలోని హరేసముద్రం గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల కేంద్రం నుంచి గ్రామం 6 కిలోమీటర్ల దూరంలో ఉందని, ఇక్కడి నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే నడిచి వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు వాపోయారు. గతంలో కళ్యాణదుర్గం బస్సును బళ్లారికి నడిపేవారని, ఈ సర్వీసును రద్దు చేయడంతో నానా అవస్థలు పడుతున్నామన్నారు. గ్రామం నుంచి రోజూ 70–80 మంది వరకు విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లి వచ్చేందుకు 12 కిలోమీటర్లు నడవాల్సి వస్తోందన్నారు. సర్పంచ్ తిప్పేస్వామి, ఎంపీటీసీ హనుమేష్, గ్రామస్తులు అనంతపురం ఆర్‌ఎం, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం డిపో మేనేజర్లకు విన్నవించినా లాభం లేదని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి హరేసముద్రం గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయాలని కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణకు పోరాటం కొనసాగిస్తాం

కూడేరు: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంత వరకూ పోరాటాలు కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ముస్నంగి నాగరాజు పేర్కొన్నారు. నవంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌తో మందకృష్ణ మాదిగ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకూ పాదయాత్ర చేపడుతున్నారు. ఆ పాదయాత్రకు సంఘీభావంగా నాగరాజు ఉరవకొండ పాదయాత్ర కొనసాగించి బుధవారం కూడేరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేపడతామని నమ్మబలికి మాదిగల ఓట్లతో గద్దెనెక్కిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక వర్గీకరణ చేపట్టకుండా నిలువునా మోసం చేసిందన్నారు. ఓటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు,మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాల పరిశీలన



వ్యవసాయ పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులకు ఏపీఎంఐపీ ద్వారా పంపిణీ చేసిన డ్రిప్ పరికరాలను జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానవన అధికారి ఫిరోజ్ ఖాన్ బుధవారం పరిశీలించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ మాట్లాడుతూ ఈ పంట నమోదు వందశాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈకేవైసీ రాయదుర్గంలో 97 శాతం, కణేకల్లులో 98, గుమ్మఘట్టలో 97, బొమ్మనహాళ్‌లో 97, డి.హీరేహాళ్ లో 96 శాతం మేర పూర్తి చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లోగా ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేంద్ర, ఉద్యానవన అధికారి మౌనిక, టెక్నికల్ ఏఓ రాకేష్ నాయక్, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.